## క్లుప్తంగా

### అత్త మందలించిందని కోడలి ఆత్మహత్య



శ్యామలాంబిక మృతదేహం

సీతానగరం: ఖాళీ కడుపుతో ఉన్న పిల్లాడికి జ్వరం మందు (సిరప్) పట్టించొద్దని అత్త మందలించడంతో కోడలు ఆత్మహత్య చేసుకుంది. సీతానగరంలో శుక్రవారం మధ్యాహ్నం ఈ విషాద ఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే.. కాకినాడ జిల్లా ప్రతిపాడు మండలం ధర్మవరానికి చెందిన సత్య శ్యామలాంబిక (22)కు సీతానగరానికి చెందిన గుర్రం వీర ఫణీంద్రతో వివాహమైంది. ఈ దంపతులకు రెండున్నరేళ్ల కుమారుడు ఉన్నాడు. వీర ఫణీంద్ర ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అత్తతో కలిసి శ్యామలాంబిక సీతానగరంలో ఉంటోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం శ్యామలాంబిక తన కుమారుడికి జ్వరం రావడంతో రెండు సిరప్‌లను కలిపి ఒకే మూతలో వేసి పట్టబోతుంటే అత్త సూర్యకుమారి మందలించింది. ఖాళీ కడుపుతో ఉన్న పిల్లాడికి సిరప్‌లు పట్ట వద్దని చెప్పి, పిల్లాడికి అన్న తినిపించడానికి బయటకు వచ్చింది. దీంతో శ్యామలాంబిక ఇంటి తలుపులు వేసుకుని, ఉరి వేసుకుంది. అనంతరం మరిది పాలం నుంచి వచ్చి తలుపులు వేసి ఉన్నాయని తెలపడంతో చుట్టు పక్కల వారు వచ్చి చూడగా ఇంటిలో ఉరి వేసుకుని కనిపించింది. శ్యామలాంబిక మావయ్య మృతదేహాన్ని కిందకు దించి, స్థానిక ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. కాగా.. సమాచారం అందుకున్న మృతురాలి తల్లిదండ్రులు సీతానగరం చేరుకుని, తన కుమార్తె మృతికి అత్త, మరిది కారణమని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# కొబ్బరిని కాపాడుకుందాం

- దెబ్బతిన్న తోటలకు చికిత్స చేయాలి
- కొన్ని జాగ్రత్తలతో నష్ట నివారణ
- ఉద్యాన శాఖ జిల్లా అధికారి రమణ



బీవీ రమణ

ఐ.పోలవరం: అర్నబ్ తుపాను కోనసీమ జిల్లాలోని ఉద్యాన రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఈదురుగాలుల ధాటికి కొబ్బరి చెట్ల మొవ్వలు మెలి తిరగడంతో పాటు మట్టలు విరిగి వేలాడుతున్నాయి. పలుచోట్ల చెట్లు వంగిపోగా, మరికొన్ని చోట్ల పూత, పిందెలు దెబ్బతిన్నాయి. అరటి, బొప్పాయి తదితర తోటలకూ నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో దెబ్బతిన్న తోటలను రైతులు కాపాడుకోవాలని, అందుకోసం కొన్ని చర్యలు తీసుకోవాలని ఉద్యాన శాఖ జిల్లా అధికారి బీవీ రమణ తెలిపారు.. ఆ వివరాల ప్రకారం..

- తుపానుకు దెబ్బతిన్న తోటల్లో సకాలంలో యాజమాన్య చర్యలు చేపట్టకపోతే కొబ్బరి చెట్లకు మొగ్గకుళ్లు, కొమ్ము పురుగు, ఎర్రముక్క పురుగు ముప్పు పొంచి ఉంది. మెలి తిరిగిన మొవ్వ నుంచి కొత్త ఆకు సాధారణంగా విచ్చుకోవడానికి రెండు, మూడు నెలల సమయం పడుతుంది. ఈ లోపు మొవ్వను కాపాడుకోవడంతో పాటు చెట్లకు అవసరమైన పోషకాలు అందించడం కీలకం.
- ముందుగా తోటల్లో నిలిచిన ముంపు నీటిని మురుగు కాలువల ద్వారా బయటకు పంపించాలి. నేలలో తేమ తగ్గిన తర్వాతే అంతర సేద్యం, ఎరువుల వినియోగం చేపట్టాలి.



మొవ్వ దెబ్బతిన్న కొబ్బరి చెట్టు

- చెట్లలో పూర్తిగా విరిగిపోయిన మట్టలు, ఎండిపోయిన ఆకులు, కుళ్లిపోతున్న భాగాలు, పాడైన పూత, పిందెలను పదునైన కత్తితో జాగ్రత్తగా తొలగించాలి. వచ్చిగా ఉన్న లేత ఆకులను బలవంతంగా తీసివేయకూడదు.
- చెట్టు కాండం పైభాగంలో, ఆకుల సందుల్లో పేరుకుపోయిన ఎండు పీచు, చెత్తను తొలగించి గాలి, వెలుతురు ప్రసరించేలా చూడాలి. మొవ్వ భాగంలో ఏర్పడిన గాయాల ద్వారా మొగ్గకుళ్లు తెగులు సోకే ప్రమాదం ఉన్నందున ఒక శాతం బోర్డో మిశ్రమం లేదా లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపి మొవ్వ, ఆకుల మొదళ్లు పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి. మొవ్వలో పగుళ్లు, గాయాలు ఉంటే 10 శాతం బోర్డో పేస్ట్ పూయాలి. ముందస్తు రక్షణగా పొటాషియం ఫాస్ఫోనేట్ వినియోగించవచ్చు.



కొబ్బరి చెట్టుకు ఏర్పాటు చేసిన లింగాకర్షక బుట్ట

- గాయపడిన మొవ్వ నుంచి వచ్చే వాసనకు కొమ్ము పురుగు, ఎర్రముక్కు పురుగులు వస్తాయి. వాటి నివారణకు వేపపిండి, ఇసుకను సమాన భాగాలుగా కలిపి మొవ్వలోని లేత ఆకుల కణుపుల సందుల్లో వేయాలి. అవసరాన్ని బట్టి క్లోరం ట్రానిలిప్రోల్ 0.4 శాతం మందును సిఫార్సు చేసిన మోతాదులో వినియోగించాలి. తోటలో ఎకరానికి ఒకటి లేదా రెండు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయడం ద్వారా పురుగుల ఉధృతిని అరికట్టవచ్చు.
- తుపాను గాలులకు చెట్లు వంగినా, వేర్లు పైకి లేచినా మొదళ్ల చుట్టూ సారవంతమైన మట్టిని ఎగదోసి గట్టిగా తొక్కాలి. తుపాను తగ్గిన 15-20 రోజుల తర్వాత వేర్ల వ్యవస్థ కుదుటపడిన అనంతరం ఒక్కో కొబ్బరి చెట్టుకు 500 గ్రాముల యూరియా, కిలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 500 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్, 50 గ్రాముల బోరాక్స్ అందించాలి.
- 25-30 కిలోల పశువుల ఎరువు లేదా ఐదు కిలోల వేపపిండిని చెట్టు మొదలుకు 1.5-2 మీటర్ల దూరంలో పాదు తీసి వేయాలి. లేత మొవ్వ సక్రమంగా విచ్చుకోవడానికి బోరాక్స్ తోడ్పడుతుంది.
- **అరటి తోటలో గెలలు వేసే దశలో ఉన్న మొక్కలకు ఒక్కోదానికి 100 గ్రాముల యూరియా, 80 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ చొప్పున 20-25 రోజుల వ్యవధిలో రెండు, మూడు విడతలుగా అందించాలి. పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని ఆకులు తడిచేలా పిచికారీ చేయాలి.** సిగటోకా ఆకుమచ్చ తెగులు నివారణకు ప్రోపికొనజోల్ వినియోగించాలి. దుంపకుళ్లు సోకిన మొక్కలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి. గెలలు వచ్చిన చెట్లకు వెదురు కర్రతో ఊతమివ్వాలి.
- బొప్పాయి తోటల్లో నీరు నిల్వకుండా చూడాలి. కాండం కుళ్లు, ఇతర తెగుళ్ల లక్షణాలు కనిపిస్తే ఉద్యాన శాఖ నిపుణుల సూచనల మేరకు నివారణ మందులు వాడాలి. పండు ఈగ ఉధృతిని అరికట్టేందుకు ఎకరాకు 10-15 మిథైల్ యూజినాల్ ఎరలను ఏర్పాటు చేసుకోవాలి.
- కూరగాయలు, తమలపాకులు, పసుపు పంటలో ముంపు నీటిని బయటకు పంపించి ఆకుమచ్చ, దుంపకుళ్లు తెగుళ్ల నివారణకు సిఫార్సు చేసిన మందులు వినియోగించాలి.

### రాష్ట్రస్థాయి పోటీలకు బిక్కవోలు హైస్కూల్ ప్రాజెక్టు




ప్రశంసాపత్రం అందుకుంటున్న విద్యార్థులు సాధ్విక్, దుర్గాప్రవీణ్

అనపర్తి: నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశోధన ప్రాజెక్టుల పోటీల్లో బిక్కవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం ఆరు ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా, వీటిలో బిక్కవోలు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రాజెక్టు చోటు దక్కించుకుంది. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఈ పోటీలు జరిగాయి. ఎదిగే పిల్లలపై మధ్యాహ్న భోజన పథకం ప్రభావం అనే అంశంపై తొమ్మిదో తరగతి విద్యార్థులు బొనగల సాధ్విక్, చోడవరపు దుర్గా ప్రవీణ్ రూపొందించిన పరిశోధన ప్రాజెక్టు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ ప్రాజెక్టుకు పాఠశాల ఉపాధ్యాయుడు కుప్పిలి శ్రీనివాసరావు గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, గైడ్ టీచర్ శ్రీనివాసరావును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అభినందించారు.

### దొంగతనం కేసులో ఇద్దరికి జైలు

దేవరపల్లి: దొంగతనం కేసులో ఇద్దరు నిందితులకు న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఎస్సై ఆంజనేయబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లజర్ల మండలం దూబచర్లలోని సెల్ ఫోన్ షాపులో 2018లో జంగారెడ్డిగూడేనికి చెందిన పోలవరపు నాగ దుర్గా ప్రసాద్, తాడేపల్లి చిట్టిబాబు దొంగతనానికి పాల్పడ్డారు. దీనిపై అప్పట్లో నల్లజర్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. కేసు విచారణలో నేరం రుజువు కావడంతో శుక్రవారం తాడేపల్లిగూడెం ఫస్ట్ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె.లలితాదేవి.. నిందితులకు 6 నెలల జైలు, రూ.2 వేల చొప్పున జరిమానా విధించారు.

## ఖైద్య కళాశాలల ప్రై'వేటు'కు కూటమి సర్కారు స్కెచ్

అమలాపురం టౌన్: రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించేందుకు కూటమి ప్రభుత్వం స్కెచ్ వేస్తోందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, పార్టీ మండపేట నియోజకవర్గ పరిశీలకుడు వంటెద్దు వెంకన్నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. అన్నింటినీ ప్రైవేటుపరం చేస్తున్న ప్రభుత్వం చివరకు మెడికల్ కాలేజీలను సైతం వ్యాపార వస్తువులుగా చూస్తోందని దుయ్యబట్టారు. విద్యా వ్యవస్థకు మీరు చేసే మేలు ఇదా అని ప్రశ్నించారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టి, అందులో 5 ప్రారంభించి, 3 కాలేజీల్లో తరగతులు సిద్ధం చేశారని గుర్తు చేశారు. మిగిలిన కాలేజీల నిర్మాణాలు కూడా దాదాపు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. ఇలా పూర్తవుతున్న కాలేజీలకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీపీపీకి ఎవరూ ముందుకు రాలేదని, దీంతో, రూ.వందల కోట్ల విలువైన భూములు నిరుపయోగంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భూములను అయినకాడికి లీజుకు ఇచ్చేందుకు, తమకు కావాల్సిన వారికే కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పుడు దొడ్డిదారిన కుట్ర పన్నుతోందని మండిపడ్డారు. సగానికి పైగా మెడికల్ సీట్లు అమ్ముకునే అవకాశం ఇచ్చి బీఏఫ్ పేరుతో రూ.1,630 కోట్లు మళ్లించడం దారుణమని అన్నారు. జగన్‌కు కీర్తిప్రతిష్టలు వస్తాయన్న అక్కసుతోనే మిగిలిన మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని పూర్తి చేయడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వమే మెడికల్ కాలేజీల సిబ్బందికి జీతాలిస్తూ ప్రైవేటు వారికి కాలేజీలను అప్పగించడం స్కామ్ కాదా అని నాయుడు ప్రశ్నించారు.

## జాతీయ బాక్సింగ్ పోటీలకు 23 మంది ఎంపిక

పిఠాపురం: జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు 23 మంది ఎంపికయ్యారని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ వెంకటరెడ్డి, పీడీ రామారావు తెలిపారు. పిఠాపురం ఆర్ఆర్‌బీ హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా ఈ నెల 11 నుంచి 13 వరకు 70వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-19 బాల బాలికల బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. వీటికి రాష్ట్ర నలుమూలల సుమారు 230 మంది బాక్సర్లు తరలి వచ్చారు. ఈ పోటీల్లో ఓవరాల్ చాంపియన్‌గా విశాఖపట్నం నిలిచింది. హోరాహోరీగా సాగిన ఈ టోర్నమెంట్‌లో 11 మంది బాలురు, 12 మంది బాలికలు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరందరూ త్వరలో హర్యానాలో జరగనున్న జాతీయ స్కూల్ గేమ్స్ అండర్-19 బాక్సింగ్ పోటీల్లో రాష్ట్ర తరపున బరిలోకి దిగనున్నట్లు నిర్వహణ కార్యదర్శి పి.లక్ష్మణరావు తెలిపారు. కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి నాగేంద్ర కుమార్, పోటీల అబ్జర్వర్ అప్పలరాజు, పిఠాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డీఆర్‌కే రెడ్డి, ప్రఖ్యాత ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు, కాకినాడ జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-17 సెక్రటరీ పి.శ్రీనివాస్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల ప్రధాన కార్యదర్శి మాచారావు, మాజీ స్కూల్ గేమ్స్ సెక్రటరీ లంక జార్జి, యస్.మహేంద్రన్ తదితరులు విజేతలను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు.



జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో నిర్వాహకులు, కోచ్‌లు

### భవనం నుంచి దూకేసిన విద్యార్థి మృతి

గండేపల్లి: సూరంపాలెం పరిధిలోని ఓ ప్రైవేట్ కళాశాల విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఎస్సై యాపీ శివ నాగబాబు తెలిపారు. రాజమహేంద్రవరానికి చెందిన దీక్షితుల లలిత సుబ్రహ్మణ్యం (18) గురువారం ఆ కళాశాల భవనం పైనుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తీవ్ర గాయాలతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. చికిత్స నిమిత్తం కాకినాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించిన విషయం పాఠకులకు విదితమే. చికిత్స పొందుతున్న సుబ్రహ్మణ్యం గురువారం రాత్రి మృతి చెందాడని, తండ్రి శ్రీనివాసమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


### మోటార్ సైకిల్ అదుపు తప్పి వ్యక్తి మృతి

గండేపల్లి/జగ్గంపేట: మోటార్ సైకిల్ అదుపు తప్పడంతో రోడ్డుపై పడిపో యి ఓ వ్యక్తి మృతి చెందాడు. జగ్గంపేట ఎస్సై టి.రఘునాథ రావు తెలిపిన వివరాలివి.. గోకవరం మండలం మల్లవరానికి చెందిన తోట దుర్గా ప్రసాద్ (22) గురువారం రాత్రి మోటార్ సైకిల్‌పై ఇంటి నుంచి జగ్గంపేట వైపు వస్తున్నాడు. రాజపూడి శివారు సిరామిక్స్ ఫ్యాక్టరీ సమీపంలో రోడ్డు మరమ్మతులు జరుగుతున్న ప్రదేశంలోకి వచ్చేసరికి మోటార్ సైకిల్ అదుపు తప్పి రోడ్డుపై పడిపోయాడు. ఈ ప్రమాదంలో దుర్గాప్రసాద్ తలకు తీవ్రగాయమై మృతి చెందాడు. మృతదేహానికి గండేపల్లి మండలం జెడ్.రాగంపేట సీహెచ్‌సీలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడి తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### కుక్క అడ్డురావడంతో ఆటో బోల్తా : డ్రైవర్ మృతి

రాజమహేంద్రవరం రూరల్: ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన బొమ్మూరులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. హుకుంపేట వెంకటగిరి ప్రాంతానికి చెందిన పెంటగట్ల రాంబాబు (45) అద్దె ఆటోలో పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. ప్రతి రోజు రాజమోలులో అద్దె ఆటో తీసుకుని దివాన్‌చెరువు వెళ్లి పండ్లు కొనుగోలు చేసి, బొమ్మూరు పెట్రోల్ బంకు వద్ద విక్రయిస్తుంటాడు. గురువారం రాత్రి ఆటోను యజమానికి ఇచ్చేందుకు రాజమోలుకు వెళ్తుండగా, బొమ్మూరు ఎల్‌క్ట్రికల్ ఆఫీస్ ఎదురుగా కుక్క అడ్డొచ్చింది. దీంతో సడన్ బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడింది. డ్రైవర్ రాంబాబుకు తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతని భార్య పెంటగట్ల వరలక్ష్మి శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొమ్మూరు ఎస్సై జుబేర్ కేసు నమోదు చేశారు.

### చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య




ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట పట్టణం న్యూకాలనీలోని చెట్టుకు కపిలేశ్వరపురం మండలం టేకి గ్రామానికి చెందిన దోనేపూడి ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ (34) శుక్రవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పట్టణ సీఐ వాసంశెట్టి శ్రీనివాస్ కథనం ప్రకారం... విద్యాసాగర్ గతంలో ఆర్ఎంపీ వైద్యుడిగా పని చేశాడు. తర్వాత కాలంలో రాయవరానికి చెందిన ఫైనాన్స్ వ్యాపారి వద్ద పని చేస్తున్నాడు. ఆర్థిక సమస్యలు కారణంగా అఘాయిత్యానికి పాల్పడి ఉండొచ్చని ప్రాథమికంగా తెలియవచ్చింది.

## 'భయా'బెటిస్

- విస్తరిస్తున్న డయాబెటిస్
- నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాపాయం
- గుండె, మెదడు పోటుకు దారి తీసే అవకాశం
- నేడు ప్రపంచ మధుమేహ దినోత్సవం




అలమూరు: ఆధునిక కాలంలో డయాబెటిస్ (మధుమేహం) వ్యాధి తీవ్రంగా భయపెడుతోంది. సాధారణ భాషలో షుగర్‌గా పిలుచుకునే ఈ వ్యాధి వయసుతో సంబంధం లేకుండా అందరికీ వస్తోంది. ఆహార అలవాట్లలో సంభవిస్తున్న మార్పులు, పని ఒత్తిడి, మానసిక సంఘర్షణ వల్ల అనేక మంది శరీరంలో మధుమేహం నియంత్రణలో ఉండటం లేదు. ఈ వ్యాధి సోకిన వారి శరీరంలో గ్లూకోజ్ (చక్కెర) స్థాయిలను నియంత్రించే విధానానికి ఆటంకం ఏర్పడుతుంది. తద్వారా శరీరంలోని రక్తంలో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గిపోయి, అనేక ఇతర అనారోగ్య సమస్యలు సంభవించే అవకాశం ఉంది. ముఖ్యంగా గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ (పక్షవాతం) రావడంతో పాటు కిడ్నీలు, పాదాలు, కంటి రెటీనా సైతం దెబ్బతింటుంది. కొంతమంది పదిహేనేళ్ల వయసులోనే ప్రీ డయాబెటిక్ స్టేజ్‌కు చేరుకుంటున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

సైలెంట్ కిల్లర్ : మధుమేహం వ్యాధిని నియంత్రించుకోవడంపై తప్ప సరియైన పూర్తి స్థాయి చికిత్స ఇంకా అందుబాటులోకి రాలేదు. ప్రముఖ కెనడా శాస్త్రవేత్త సర్ ఫెడరిక్ బ్రాంటింగ్ తన సహచరులైన చార్లెస్ బెస్ట్, జేమ్స్ కొల్లిప్‌తో కలిసి 1921లో మధుమేహ నియంత్రణకు వినియోగించే ఇన్సులిన్ ఇంజక్షన్‌ను కనుగొన్నారు. అంతర్జాతీయ మధుమేహ సమాఖ్య (ఐడీఎఫ్). ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు 2006లో శాస్త్రవేత్త బ్రాంటింగ్ జయంతి రోజైన నవంబర్ 14న మధుమేహ దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది.

#### ప్రధాన లక్షణాలు

మధుమేహం ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవచ్చు. కానీ చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు క్రింది లక్షణాలు సాధారణంగా గమనించవచ్చు

- ఎక్కువగా దాహం వేయడం
- తరచుగా మూత్ర విసర్జన.
- అధిక ఆకలి, అలసట
- వేగంగా బరువు తగ్గడం
- కంటి చూపు మందగించడం
- గాయాలు త్వరగా నయం కాకపోవడం
- చేతులు, కాళ్లలో తిమ్మిర్లు రావడం.

#### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- మధుమేహ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా చికిత్స తీసుకోవాలి
- ఆహార నియమాలను పాటిస్తూ, తగిన ఔషధాలను వాడాలి.
- ప్రతి రోజూ 45 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి.

> **చికిత్స తీసుకోవాలి**
>
> 
>
> మధుమేహ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా చికిత్సను తీసుకోవాలి. వైద్యుల పర్యవేక్షణలో ఔషధాలను వాడాలి. ఆహార నియమాలను సక్రమంగా పాటించడం, వ్యాయామం ద్వారా వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు.
>
> – ఎం.సుమలత, జిల్లా నోడల్ అధికారి, ఆర్‌బీఎస్‌కే, అమలాపురం

### ఎస్సైపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

అమలాపురం టౌన్: అమలాపురం పట్టణంలో గత నెల 21న జరిగిన దసరా ఉత్సవాల ఊరేగింపుల్లో విధులు నిర్వహిస్తున్న ఐ.పోలవరం ఎస్సై ఎంవీవీ రవీంద్రబాబుపై దాడి చేసిన కొంకాపల్లి వీధి ఉత్సవ కమిటీకి చెందిన స్థానిక బీవీఎన్ కాలనీ వాసి తోలేటి సాయి దుర్గా వినయ్‌కుమార్‌ను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ పి.వీరబాబు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి స్థానిక సెకండ్ ఏజేఎఫ్‌సీఎం కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ అతడికి 14 రోజులు రిమాండ్ విధించారన్నారు. దీంతో అతడిని కాకినాడ సబ్ జైలుకు తరలించామన్నారు. దసరా ఊరేగింపుల్లో స్థానిక ముమ్మిడివరం గేటు సెంటరులో ఎస్సైపై కొంకాపల్లికి చెందిన కొంత మంది ఉత్సవ కమిటీ ప్రతినిధులు దాడిచేసినట్లు సీఐ తెలిపారు. ఈ కేసులో మరికొందరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా తొందర్లోనే అరెస్ట్ చేస్తామన్నారు. అప్పట్లో ఐ.పోలవరం ఎస్సై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 94909 92552

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(2) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకుకు తనఖా చేసిన చరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్బాధ్యత స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన చరాస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నదీ అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు: మెస్సర్స్ వాణి ఇండస్ట్రీస్, డి.నెం.1-7-53/4, ప్లాట్ నెం.11, బ్లాక్ నెం.ఎఫ్ 5 & ఎఫ్6, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట, తూర్పు గోదావరి జిల్లా - 533440. శ్రీమతి శాంతిప్రియ కేదారిశెట్టి (మెస్సర్స్ వాణి ఇండస్ట్రీస్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్), డి.నెం. 79-16-12/2, ఇ & ఎస్ రెడ్డి కాంప్లెక్స్, తిలక్ రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533103. శ్రీ సూకరాజు కేదారశెట్టి (మెస్సర్స్ వాణి ఇండస్ట్రీస్ యొక్క పార్ట్‌నర్), డి.నెం. 79-16-12/2, ఇ & ఎస్ రెడ్డి కాంప్లెక్స్, తిలక్ రోడ్డు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533103.

డిమాండ్ నోటీసు తేది: 03-09-2022 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : రూ. 75,45,490/-

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.06-11-2026 నాటికి రూ.1,29,39,420/- + తేది.07.11.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

ఆస్తి వివరములు

మెస్సర్స్ వాణి ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీమతి కె. శాంతిప్రియ వారికి చెందిన తూర్పు గోదావరి జిల్లా, సామర్లకోట, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సబ్ స్టేషన్ దగ్గర, బ్లాక్ నెం.లు ఎఫ్ 5 మరియు ఎఫ్6, ప్లాట్ నెం.11, డి.నెం.1-17-53/4 వద్ద గల ప్లాంట్ & మెషినరీ.

మెషినరీ & ఎక్విప్‌మెంట్ వివరాలు : 1. Flour Mill Machinery Equipment - 4 No's, 2. Screw Conveyer - 3 No's, 3. Fully Automatic form fill & Seal M/c - 3 No's, 4. TTO Printer - 3 No., 5. Air Compressor - 1 No., 6. UPVC Prince Plumbing Pipe, Elbow, Couple, Ball Valves, Tank Nipples etc., - 1 Lot, 7. Pipes, Clamps etc., - 1 Lot, 8. Material used for supporting structures etc., - 1 Lot, 9. Cable, Switch boards & hardware items etc., - 1 Lot.

రిజర్వు ధర : రూ.30,83,000/- ధరావత్తు : రూ.3,08,300/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 30-11-2026 సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:16-11-2026 నుండి 29-11-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీస్ ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 82912220220, Mail ID : support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

2) బిడ్డర్లు గమనించవలసినది ఏమనగా, వేలంలో పాల్గొనే వ్యక్తి విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడిన తర్వాత, డ